# క్రైస్తవులు పెద్ద సంఘాలుగానూ, గృహాలలోనూ సమావేశమౌతారు

పిల్లలకు బోధించేవారు H6b చదవాలి

ప్రార్థన : ప్రభువైన యేసూ, నీ పునరుత్థానం ద్వారా మమ్ములను సజీవులను చేశావు. నీ యొక్క సజీవ శరీరమైన మేము మరిన్ని సంఘాలను ఉత్పత్తి చేయడానికి సహాయం చేయి.

**1. మీ సహవాసంలోని సభ్యులు గృహాలలో కూడుకొనే చిన్న చిన్న సంఘాలలో పనిచేసేలా వారికి సహాయపడడానికి సిద్ధపడండి.**

అపొ.కా. 2:46 మరియు 47; 18:7లో ఆది క్రైస్తవులు కూడుకొన్న స్థలాలెటువంటివో చూడండి.

- విశ్వాసులు ప్రభురాత్రి భోజనాన్ని ఎక్కడ ఆచరించారో **అపొ.కా. 2:46లో** చూడండి (వారి గృహాలలో)
- అపొస్తలులు యేసును గూర్చి ఎక్కడ బోధించారో **అపొ.కా. 5:42; 20:20లో** కనగొనండి (దేవాలయంలో మరియు ఇండ్లలో)
- ఫిలిప్పీలోని విశ్వాసులను కలుసుకోవడానికి అపొస్తలులు ఎక్కడికి వెళ్ళారో **అపొ.కా. 16:40లో** చూడండి. (లిడియా గృహానికి)

**అపొ.కా. 16:40; రోమా 16:5; 1 కొరింథి 16:9; కొలస్సి 4:15-16 మరియు ఫిలెమోను 1:1-3** చదివి, అపొస్తలుడైన పౌలు ఎవరికైతే పత్రికలు వ్రాశాడో ఆ సంఘాల వారు ఎక్కడ కూడుకొనే వారో కనుక్కోండి. (విశ్వాసుల గృహాలలో)

కొన్ని సంఘాలు ఏనుగుల వంటివి బలంగా ఉండి చాలా పనిచేయగలుగుతాయి. మరికొన్ని సంఘాలు కుందేళ్ళ వంటివి. ఇవి బలమైనవి కావు కాని త్వరత్వరగా పునరుత్పత్తి చేయగలవు. (త్వరగా పిల్లలను కంటాయి)



**ఏనుగులు**

- 18 సంవత్సరాలకు యుక్త వయసుకు వస్తాయి.
- ఒకసారి ఒక బిడ్డకే జన్మనిస్తాయి.
- సంవత్సరంలో నాలుగుసార్లు గర్భం ధరించే సామర్థ్యం కలిగి ఉంటాయి.
- గర్భధారణ సమయం 22 నెలలు.
- కుటుంబ సభ్యుల సంఖ్య 3 సం॥ల కాలంలో 2 నుండి 3కు పెరుగుతుంది.

**కుందేళ్ళు**

- 4 నెలలకు యుక్త వయసుకు వస్తాయి.
- ఒకసారి సగటున ఏడుగురు బిడ్డలను కంటాయి.
- దాదాపుగా ఎప్పుడైనా గర్భం ధరించే సామర్థ్యం కలిగి ఉంటాయి.
- గర్భధారణ సమయం కేవలం ఒక నెల మాత్రమే.
- 3 సం॥ల కాలంలో కుటుంబ సభ్యుల సంఖ్య 476 మిలియన్లకు పెరిగే అవకాశం ఉంది.



**2. మీ తోటి పనివారితో కలిసి, క్రొత్త గృహ కూడికలను ఏ విధంగా ప్రారంభించాలో ప్రణాళికను రూపొందించండి.**

గృహకూడికలు లేదా గృహాలలో కూడుకొనే సహవాసాలవల్ల లాభాలేమిటో మీతోటి పనివారితో చర్చించండి.

- పెద్ద సంఘాల కన్నా త్వరగా అవి క్రొత్త సహవాసాలను ప్రారంభిస్తాయి.
- క్రొత్త కాపరులు వాటిని నడిపించవచ్చు.
- ప్రతి ఒక్కరు తమ ఆత్మవరాలనుపయోగించి ఒకరినొకరు ప్రోత్సహించుకొనడానికి అవి అవకాశమిస్తాయి.
- క్రొత్త నిబంధనలోని "ఒకరి-కొకరు" ఆజ్ఞలన్నింటిని ఆ సంఘాలు పాటిస్తాయి.
- దేవాలయం కొరకు వారికి డబ్బు అవసరం లేదు.
- ప్రతికూల పరిస్థితులలో, క్రూరులైన అధికారుల దృష్టిలోకి అవిరావు.

గృహసహవాసాలను నడిపించే క్రొత్త కాపరులను ఏవిధంగా తయారుచేయాలో, ఏవిధంగా తీర్చిదిద్దాలో మీ జత పనివారితో చర్చించండి.

అందరు కలిసి పౌలు–తిమోతి నాయకుల శిక్షణ–AOg అనే అధ్యయనంలోని “క్రొత్త కాపరులకు శిక్షణనివ్వడానికి మార్గదర్శక సూత్రాలు” అనే పాఠం అధ్యయనం చేయండి.

క్రొత్త కాపరులుగా పనిచేయడానికి ఎవరికి శిక్షణనిస్తే బాగుంటుందో మీ జతపనివారితో చర్చించండి. ఆ వ్యక్తులను దర్శించి వారు గృహ కూడికలకు నాయకత్వం వహిస్తుండగా, వారికి శిక్షణనిచ్చే విషయమై ఒక అంగీకారానికి రండి. మంచి కాపరులుగా ఉండగలవారి లక్షణాలు.

- తమ కుటుంబాలలో ఆరాధనను నడిపిస్తారు.
- అందరినీ సమావేశపర్చగల సామర్థ్యం ఉంటుంది.
- తమ చుట్టూ ఉండే సమాజంలో మంచి పేరును కలిగి ఉంటారు.

క్రొత్తగా గృహాలలో కూడుకొనే సహవాసాలలో అభ్యాసం చేయడానికి ఏయే అంశాలలో క్రొత్త కాపరులకు శిక్షణనివ్వాలో ముందుగా ఒక ప్రణాళిక తయారుచేసుకొండి.

- దేవుని ఆరాధించడం.
- యేసు నామంలో ప్రార్థించడం.
- క్రొత్త విశ్వాసులకు బాప్తీస్మమివ్వడం.
- కలిసి రొట్టె విరవడం (ప్రభురాత్రి భోజనం తీసుకోవడం)
- అవసరాలను తీర్చడానికి ఇవ్వడం.
- కలిసి దేవుని వాక్యం నేర్చుకోవడం.
- ఒకరినొకరు ప్రోత్సహించుకోవడం.
- ఇతరులకు పరిచర్యచేయడం.
- సువార్తను పంచుకోవడం.
- గృహాలలో కూడుకొనే ఇతర సహవాసాలతో సహకరించడం.

ఒకవేళ వీలైతే గృహసహవాసాలలో కూడుకొనే వారు పెద్దపెద్ద సమావేశాలకు ఎప్పుడు ఎక్కడికి రావాలో ఎంత తరుచుగా కలుసుకోవాలో సూచించే కార్యక్రమ ప్రణాళిక తయారుచేసుకొండి ఆ సమావేశాలలో.

- మంచి బైబిల్ బోధనకు మరియు నైపుణ్యంగల ఉపాధ్యాయుల సందేశాలను వినగలుగుతావు.
- మీ సహవాసాలలో దేవుడు ఏం చేస్తున్నాడో విని అందరితో పంచుకోగలుగుతారు.
- నైపుణ్యం గల సంగీత విద్యాంసుల సంగీతాన్ని వినగలుగుతారు, క్రొత్త పాటలు నేర్చుకొంటారు.
- ఇతర విశ్వాసులను కలిసి క్రొత్త సంబంధాలు ఏర్పరుచుకోగలుగుతారు. పాత సంబంధాలను బలపర్చుకోగలుగుతారు.
- అవకాశలను గూర్చి తెలుసుకొని క్రొత్త పరిచర్యల కొరకు సిద్ధపడగలుగుతారు.
- దేవున్ని స్తుతించి, ప్రార్థించగలుగుతారు.

**హెచ్చరిక :** ఒకవేళ పెద్ద సమావేశాలు తరచుగా జరిగితే కొందరు విశ్వాసులు అసలు గృహకూడికలకు రాకపోవచ్చు.

**3. వచ్చే ఆరాధన సమయం కొరకు మీ తోటిపనివారితో కలిసి కార్యక్రమం రూపొందించుకొండి.**

ప్రస్తుతావసరాలకు తగిన కార్యక్రమాలను ఎన్నుకొండి.

పిల్లలు తాము నేర్చుకొన్న నాటికను పెద్దల ముందు ప్రదర్శించాలి. వారిని ప్రశ్నలడగాలి.

పాఠం మొదటి భాగంలో ఇవ్వబడిన విషయాలను వివరించి, ప్రశ్నలడగవచ్చు.

విశ్వాసులు కలసి ఏ కార్యక్రమాలు చేయగలరో తెలుసుకోవడానికి 1 కొరింథి 14:26–32 చదివి, చర్చించండి.

విశ్వాసులు తమ కుటుంబాలలోనూ, గృహకూడికలలోనూ చేపట్టగలిన కార్యక్రమాలను అభ్యాసము చేయండి.

**ప్రభురాత్రి భోజనం :** పరిచయం చేయడానికి 1 కొరింథి 11:18–34 చదవండి.

అందరు కలిసి మత్తయి 18:20 కంఠస్థం చేయండి.

విశ్వాసులందరు ముగ్గురు లేక నలుగురు ఒక గుంపుగా ఏర్పడి ఒకరి విషయాలను ఒకరు తెలుసుకొని ఒకరి కొరకు ఒకరు ప్రార్థించండి.



If you train new shepherds and have not yet read P-T study **A0f** *Guidelines for Trainers of Novice Spheherds*, then please do so now.

Copyright © 2004 by Paul-Timothy. May be freely copied. Download from www.Paul-Timothy.net